సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులే కీలకం



భీమవరం: కాఫీక్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం



ఆకివీడు: మండల పరిషత్ హాలులో మండల ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం



ఉండి: కలిసిపూడిలో గురుపూజోత్సవాన్ని నిర్వహిస్తున్న మానవత సేవాసంస్థ ప్రతినిధులు



వీరవాసరం: ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం

భీమవరం: సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక భూమిక పాత్రని పలువురు వక్తలన్నారు. శుక్రవారం మార్నింగ్ కాఫీ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే భవిష్యత్తునిచ్చేది గురువేనని విద్యార్థులు సర్వేపల్లి రాధాకృష్ణను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. క్లబ్ కన్వీనర్ బొండా రాంబాబు, కో-కన్వీనర్ ఓలేటి శ్రీనివాస్ గుప్తా, పీఆర్వో భట్టిప్రోలు శ్రీనివాసరావు మాట్లాడుతూ గురువులు దేవునితో సమానమని పిల్లలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతూ ఉపాధ్యాయులు గురుతర భాధ్యతను నిర్వహిస్తున్నారన్నారు. అనంతరం ప్రతిరోజు బ్లాక్‌బోర్డుపై వివిధ విషయాలు రాస్తూ అందరి మన్నలను పొందుతున్న కృష్ణ మోహన్, వేలూరి రాధాకృష్ణ, డీబీ రామ నాగేశ్వరావులను సత్కరించారు. కార్యక్రమంలో కొప్పర్తి అప్పారావు, చవ్వ శ్రీనివాస సుబ్బారావు, కారుమూరి సత్యనారాయణ, కనగర్ల కిషోర్, తటవర్తి నారాయణ , బొడ్డు వాసు, కంచర్ల భాస్కరరావు గుప్తా, గుండు సుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రక్షాదళ్ ఆధ్వర్యంలో

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్రని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. శుక్రవారం భీమవరంలో రక్షాదళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి శ్రీనివాసవర్మ, జనసేనపార్టీ జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు (చినబాబు) పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రక్షాదళ్ వ్యవస్థాపకుడు మంగదొడ్డి మహేంద్ర, తవ్వల రాంబాబు, గుండా సూర్యనారాయణ, చందు బాబురావు, చెన్ను బాబురావు పాల్గొన్నారు.

విద్యార్థుల్ని ఆకట్టుకోవడమే ×ఉత్తమం×

ఆకివీడు: విద్యార్థుల్ని ఆకట్టుకుని, అనునిత్యం తలసుకునే విధంగా ఉపాధ్యాయులు ప్రవర్తించడమే ఉత్తమ ఉపాధ్యాయుడి లక్షణమని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ హాలులో శుక్రవారం గురుపూజోత్సవం నిర్వహించారు. తొలుత సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కె.శకుంతల, ఇ.సుజాత, ఇ.ముకుందరావు, హెచ్.జగదీశ్వరి, కేవీ సుబ్బారావు, పత్రిపాటి ఎస్‌వీకే పరమేశ్వరిలను సత్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ మార్కండేయేశ్వరరావు, ఎంఈఓలు ఎ.రవీంద్ర, సీతారామయ్య పాల్గొన్నారు.

ఉండిలో..

ఉండి: మండలంలోని కలిసిపూడిలో మానవతా సేవాసంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కలిసిపూడిలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయులు డాక్టర్ గాదిరాజు రంగరాజు, కేవీ సత్యనారాయణ, కె.కృష్ణమూర్తిలను సత్కరించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ప్రతిఏటా గురుపూజోత్సవం జరుపుకోవడం చాలా గొప్పవిషమని అన్నారు. కార్యక్రమంలో మానవత మండల కోచైర్మన్ దంగేటి రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వీరవాసరంలో..

వీరవాసరం: ఉపాధ్యాయులను గౌరవించడం ద్వారానే సమాజం అభివృద్ధి దిశలో సాగుతుందని సీబీఐఏఎస్‌పీ బండి పెద్దిరాజు తెలిపారు. వీరవాసరంలో వనిత క్లబ్, వీరవాసరం కళాపరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు .ఒక ఇంజనీరు, ఒక డాక్టరు ,ఒక శాస్త్రవేత్త, ఒక రాజకీయ నాయకుడు లను తయారు చేయాలంటే ఒక్క ఉపాధ్యాయుడికి మాత్రమే సాధ్యమన్నారు. సమాజానికి దిశ నిర్దేశం చేయడం, విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చి తీర్చిదిద్దడం అనేది గురువుల చేతుల్లోనే ఉందన్నారు. ఈ సందర్భంగామండలంలోని పలువురు ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. వీరవాసరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురుపూజ దినోత్సవం ఘనంగా చేపట్టారు. ఆయా కార్యక్రమాల్లో వీరవాసరం కళాపరిషత్ అధ్యక్షులు గుండా రామకృష్ణ, జవ్వాది దాశరధి శ్రీనివాస్, అడబాల రాజు, పాల ఆంజనేయులు, కురెళ్ళ విజయలక్ష్మి నరసింహం, కానుకొలను శ్రీనివాసరావు, జుత్తిగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

‘తండ్రి కోరిక నెరవేర్చాను’

ఆకివీడు: తండ్రి కోరిక నెరవేర్చినా, ఆఖరి గడియల్లో ఆయన చూడకుండానే వెళ్లిపోయారని జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గోనెల్ల శ్రీనివాస పురుషోత్తమ్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ నాగరాణి, ఉపసభాపతి కె.రఘురామకృష్ణంరాజు చేతుల మీదుగా శుక్రవారం భీమవరంలో జరిగిన కార్యక్రమంలో పురుషోత్తమ్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి జోగయ్య శర్మ(97) చనిపోయి వారం రోజులు అవుతుందన్నారు. తన తండ్రికి సోదరులు ఐదుగురని మొత్తం ఆరుగురిలో ఐదుగురు ఉపాధ్యాయులేనన్నారు. వారి కుమారులు ఐదుగురు, కోడలు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నామని చెప్పారు. విద్యా కుటుంబంలో జన్మించిన తను ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎదగాలని



జిల్లా ఉత్తమ అవార్డు అందుకుంటున్న ఉపాధ్యాయుడు గోనెల్ల శ్రీనివాస పురుషోత్తమ్.

తండ్రి పదే పదే చెబుతుండేవారన్నారు. కుటుంబంలో అధికంగా ఉపాధ్యా వృత్తిలోనే ఉన్నప్పటికీ ఉత్తమ ఉపాధ్యాయుడుఅవార్డును అందుకోలేకపోయామన్నారని, ఆయన లేకపోయినా ఆయన కోరిక నెరవేర్చానన్న తృప్తి ఉందని పురుషోత్తం సంతోషం వ్యక్తం చేశారు.



పాలకోడేరు: రామానుజరావు మాస్టారును సన్మానిస్తున్న దృశ్యం

ఉత్తమ ఉపాధ్యాయుడిగా రామానుజరావు

పాలకోడేరు: మండలంలోని శృంగవృక్షం గ్రామ పంచాయతీ పరిధిలోని బంటుమిల్లి మండల ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం పని చేస్తున్న గ్రంధి వీర వెంకట రామానుజరావు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం భీమవరం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి రామానుజరావును సత్కరించారు.

క్లుప్తంగా

ఉత్సాహంగా అన్న సమారాధన



భీమవరం 18వ వార్డులో అన్న సమారాధన నిర్వహిస్తున్న దృశ్యం

భీమవరం(ప్రకాశంచౌక్): స్థానిక 18వ వార్డులో వినాయక చవితి వేడుకల్లో భాగంగా సమాఖ్య జ్యోతి ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్న సమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కోడే యుగంధర్ మాట్లాడుతూ గత 28 ఏళ్లుగా యువత సంప్రదాయబద్ధంగా వినాయక చవితి వేడుకలను నిర్వహించడం అభినందనీయమని, నేటి యువతలో దైవ భక్తి ఎంతో పెరిగిందని అన్నారు. అనంతరం వేలాది మంది భక్తులు స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో యువరాజ్, కోడె సతీష్ కుమార్, గాడి శివ వెంకట కృష్ణ, గోపి చంద్, ఎస్.మల్లికార్జునరావు పాల్గొన్నారు.

దోమల నివారణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

ఉండి: ఖాళీ ప్రదేశాల్లో, వివిధ వస్తువుల్లోనూ నిల్వ ఉండే నీటిలో దోమలు పెరుగుతాయని వాటివల్ల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని జిల్లా వైద్య కార్యాలయ అధికారులు అరిమిల్లి ఎస్ఎస్ఎన్ మూర్తి,రమేష్‌వర్మ అన్నారు. స్థానిక జంగాల కాలనీలో వైద్య సిబ్బంది శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధికారులు మాట్లాడుతూ వాడకం నీరు, వర్షపు నీరు వంటివి గుంటల్లోను, ఖాళీ ప్రదేశాల్లో ఏవైనా వస్తువుల్లోను నిల్వ ఉంటే మనకెందుకులే అనుకుంటాం కానీ వాటిలో దోమలు పెరగడంతో పరిసరాల పరిశుభ్రతకు తీవ్ర విఘాతం కలుగుతుందని అన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ ఆర్ కృష్ణకుమార్, వెంకటేశ్వర్లు, పి. జ్ఞానరాజు, అనూష, లక్ష్మీ, సీతామహాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

వీఓఏల సమస్యలను పరిష్కరించాలి



ఆందోళన చేస్తున్న వీఓఏలు

భీమవరం: వీఓఏల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం భీమవరంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సీఐటీయూ కార్యాలయం వద్ద నాగిడి గోవిందమ్మ అధ్యక్షతన వీఓఏల జిల్లా విస్తృత సమావేశం నిర్వహించగా ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బి.వాసుదేవరావు మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు గ్రూపులు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వానికి రెవెన్యూ తెస్తున్న వీఓఏలను కూటమి ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. అనేక ఏళ్లుగా పని చేస్తున్న వీఓఏలకు కనీస వేతనం రూ. 26 వేలు జీతం ఇవ్వాలని, ప్రతి ఒక్కరికీ రూ. 15 లక్షలు జీవిత బీమా సౌకర్యం కల్పించాలి డిమాండ్ చేశారు. సమావేశంలో యూనియన్ నాయకులు ఎస్.జయశ్రీ, అఖిల, నల్లమట్టి జ్యోతి, ఎస్.మంగమణి, ఎం.లక్ష్మీనర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మదర్‌థెరిస్సా వర్ధంతి



మదర్‌థెరిస్సా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

భీమవరం: మానవ సేవ కన్నా మిన్న లేదని చాటిన మహిళామణి మదర్ థెరిస్సా అని సెయింట్ మేరిస్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిత్, ఆర్ సీఎం చర్చ్ ఫాదర్ రెవ బాల ఏసు అన్నారు. భీమవరంలోని మదర్ థెరిస్సా విగ్రహం వద్ద శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం మదర్ థెరిస్సా వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మదర్‌థెరిస్సా విగ్రాహానికి పూలమాలలు వేసిన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం మాట్లాడే ప్రతి మాట ప్రేమతోనే మాట్లాడాలని, వందమందికి సహాయపడాల్సిన అవసరం లేదని, కనీసం ఒక్కరికైనా సహాయపడాలన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు కంతేటి వెంకటరాజు, నందమూరి రాజేష్, కుక్కల బాల పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు

భీమవరం: భీమవరం ఒకటో పట్టణానికి చెందిన కిరణ్ కుమార్ ఆచూకీ వారంరోజులుగా లేదని అతని భార్య గాయత్రీదేవి ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు ఎస్సై బి.వై. కిరణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు.

కానరాని మండల ప్రత్యేక అధికారులు

ఆకివీడు: మండల ప్రత్యేక అధికారులు అడ్రస్సు లేకుండా పోయారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రత్యేకాధికారులు మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు, ఇతర అంశాలపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్షలు నిర్వహించి పలు సూచనలు, సలహాలతో మండలాన్ని ప్రగతి పథంలో నడిపించాల్సి ఉంది. ప్రత్యేక అధికారులు ప్రత్యేక సమయాల్లోనే హాజరవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. జిల్లా కలెక్టర్, మంత్రులు వచ్చిన సమాయాల్లో మాత్రమే హాజరవుతున్నారని, మండలస్థాయిలో జరిగే కార్యక్రమాలకు గైర్హాజరువుతన్నారని పలువురు ఆరోపిస్తున్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో మండల ప్రత్యేక అధికారులున్నారు. ఆయా మండలాల్లో అభివృద్ధి సమస్యలపై ప్రత్యేక అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుని పరిష్కరించాల్సి ఉందని, ఆ దిశగా చర్యలు తీసుకుంటున్న దాఖలాలు లేవంటున్నారు. మండల ప్రత్యేక అధికారుల వ్యవస్థను పటిష్టపరచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం



కాళ్ల: స్వామివారి లడ్డు దక్కించుకున్న భక్తుడు సాయి



ఆకివీడు: ఆకట్టుకున్న నృత్య గణేష్ ఊరేగింపు

కాళ్ల: దొడ్డనపూడి గ్రామంలో ఉన్న రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద ఏర్పాటుచేసిన భారీ వినాయకుడి విగ్రహ నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దీంట్లో భాగంగా స్వామివారి వద్ద ఏర్పాటు చేసిన లడ్డు వేలం పాటను శుక్రవారం నిర్వహించారు. గ్రామస్తులు భక్తులు సయ్యపురెడ్డి శ్రీకాంత్, సంతు దంపతులు స్వామి వారికి 164 కేజీల లడ్డును సమర్పించారు. ఈ లడ్డును వేలం పాట నిర్వహించగా గ్రామ పెద్దలు గుండా సాయి రూ .60 వేలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ త్వరలో అమ్మవారి ఆలయం వద్ద అఖండ అన్నసమారాధన నిర్వహిస్తామన్నారు.

పురవీధుల్లో అలరించిన నృత్య గణేష్

ఆకివీడు:వినాయక చతుర్థి సందర్భంగా పలు చోట్ల ఏర్పటు చేసిన వినాయక విగ్రహాల్ని ఆఖరి రోజు శుక్రవారం నిమజ్జనం చేశారు. స్థానిక రైల్వే స్టేషన్ వద్ద ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన నృత్య గణేష్‌ను పురవీధుల్లో ఊరేగించారు. గణేష్ విగ్రహానికి ముందు కేరళ డప్పు వాయిద్యాలు పలువుర్ని ఆకట్టుకున్నాయి. డీజే, డప్పు వాయిద్యాలతో ఊరేగింపు కొనసాగింది. పలు చోట్ల ఉన్న విగ్రహాలను కూడా ఊరేగించి వెంకయ్య వయ్యేరు పంట కాల్వలో నిమజ్జనం చేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఉండి: మండలంలోని ఎన్నార్పీ అగ్రహారంలోని 220 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ ఎస్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఉండి, ఎన్నార్పీఅగ్రహారం, పెదపుల్లేరు, చినపుల్లేరు, కలిసిపూడి, చెరుకువాడ, మహదేవపట్నం, చిలుకూరు గ్రామాల్లో గృహ అవసరాలతో పాటు ఇండస్ట్రీస్, ఆక్వా చెరువులకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. అలాగే వెలివర్రు వైపు ఫీడర్ ఏర్పాటు కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు వెలివర్రు, ఉణుదుర్రు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

అంబులెన్స్ ప్రారంభం

భీమవరం: నియోజకవర్గంలో అత్యవసర వైద్య సేవలను వేగంగా అందించడానికి కొత్త అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్‌ను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. శుక్రవారం భీమవరం డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం వద్ద నూతన అంబులెన్స్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో వీరవాసరం జెడ్పీటీసీ సభ్యుడు గుండా జయప్రకాష్‌నాయుడు, ఏఎంసీ వైస్ చైర్మన్ బండి రమేష్ కుమార్, మెంటే పార్థసారధి, చెనమల్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దాడి చేశారని ఫిర్యాదు

భీమవరం: టూటౌన్ పరిధిలోని బలుసుమూడి వద్ద ముగ్గురు వ్యక్తులు తనపై దాడి చేశారంటూ భూపతిరాజు మణికంఠ వర్మ పోలీసులను ఆశ్రయించాడు. టూటౌన్ ఎస్సై కె.రామారావు తెలిపిన వివరాల ప్రకారం గురువారం రాత్రి తన ఇంటి వద్ద నుంచి మోటార్ సైకిల్‌పై వెళుతుండగా అదే ప్రాంతానికి చెందిన ఎం.విజయ్, నాగబాబు, వంశీ మోటార్ సైకిల్‌ను అడ్డగించి పాత విభేదాల నేపథ్యంలో దాడి చేశారని మణికంఠ ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామారావు తెలిపారు.

20 మందిపై కేసు నమోదు

భీమవరం: టూటౌన్ బీసీ కాలనీ పరిధిలో డీజే వద్దన్నందుకు పోలీసు విధులకు ఆటంకం కలిగించి, దౌర్జన్యం చేసిన 20 మంది పై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటన గురువారం జరిగిందన్నారు. సీఐ జి. కాళీచరణ్ విచారణ చేపట్టారని వివరించారు.

ఈ-పంట నమోదు వేగవంతం చేయాలి

ఉండి: ఈ-పంట నమోదు కార్యక్రమాన్ని నూటికి నూరు శాతం పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ టి.రాహూల్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం యండగండిలో ఈ-పంట నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఆయనే స్వయంగా నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలానికి సంబంధించి 10500 ఎకరాలకుగాను ఇప్పటి వరకు 9500 ఎకరాల ఈ-పంట నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేసారని మిగిలిన 1500 ఎకరాలను త్వరలోనే పూర్తి చేసి నూటికి నూరుశాతం పూర్తి చేయాలన్నారు.అలాగే రైతులంతా తప్పనిసరిగా ఈ పంట నమోదు చేయించుకోకపోతే ప్రభుత్వం నుంచి అందే సబ్సిడీ, ఇతర పథకాలకు అర్హులు కారని సూచించారు. అలాగే అన్ని ల్యాండ్ పార్సెల్స్‌కి సంబంధించిన



యండగండిలో ఈ పంట నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న జేసీ రాహూల్‌కుమార్‌రెడ్డి

డేటాను డిజిటల్ క్రాఫ్ సర్వే(డీసీఎస్)లో నమోదు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి జెడ్.వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాస్, ఏఈఓ పరంజ్యోతి, ఊర్మిళ, శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

చెరుకువాడలో ఉద్రిక్తత



చెరుకువాడలో నిరసన తెలుపుతున్న దళితులు



నిరసనకారులతో మాట్లాడుతున్న డీఎస్పీ జయసూర్య

ఉండి: మండలంలోని చెరుకువాడ గ్రామంలో శుక్రవారం రాత్రి తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. వివరాల ప్రకారం స్థానిక చినపేటకు చెందిన ఇద్దరు దళిత యువకులు సమీపంలోని మద్యం దుకాణంలో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో మద్యం సేవిస్తుండగా ఎవరో కొందరు వ్యక్తులు మద్యం దుకాణంలో గొడవకు దిగారు. ఈ విషయాన్ని మద్యం దుకాణ నిర్వాహకులకు దళితుల యువకులు చెప్పడంతో ఆ గొడవలో మీరు ఉన్నారని, ఇదంతా మీవల్లే జరిగిందని నిర్వాహకులు, మరికొందరి సహకారంతో దళిత యువకులపై కులంపేరుతో దుర్భాషలాడుతూ తీవ్రంగా కొట్టారు. దీంతో యువకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే పోలీసులు కేసు నమోదు చేయకపోవడంతో శుక్రవారం రాత్రి దళితులు పెద్ద ఎత్తున చెరుకువాడ-అర్తమూరు రోడ్డుపైకి వచ్చి మాకు న్యాయం చేయాలి మాపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలంటూ నినాదాలు చేస్తూ నిరసనకు దిగడం ఉద్రిక్తత నెలకొంది. దీంతో ఉండి, భీమవరం నియోజకవర్గాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి పోలీసులు చెరుకువాడకు చేరుకుని పరిస్థితిని చక్కదిద్దే ప్రారంభించారు. డీఎస్పీ జయసూర్య ఆధ్వర్యంలో పోలీసులు చెరుకువాడలో పెద్ద ఎత్తున బందోబస్తు నిర్వహిస్తున్నారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

భీమవరం: స్థానిక 29వ వార్డు ప్రకాష్‌నగర్‌లో ప్రజాసమస్యలను తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఎం.వైకుంఠరావు, దుర్గారావు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని అనేక సార్లు కలెక్టర్ ఆఫీస్, మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేసి అధికారులకు వినతి పత్రాలు అందించినా ఇంత వరకు సమస్యలు పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు కారణంగా వాడకం నీటితో పాటు వర్షం నీరు వెళ్లే మార్గం లేక రోడ్లపైనే నిలిచి పోతున్నాయని దీనితో దోమలు విజృంభించి మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నికల్లో ఓట్లు దండుకొన్న ప్రజాప్రతినిధులు అధికారంలోనికి వచ్చిన తర్వాత సమస్యలు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు వెంటనే స్పందించి డ్రెయినేజీ, మంచినీరు, వ్యక్తిగత మరుగుదొడ్ల సమస్యలను పరిష్కరించాలని, లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంజీవరావు, మరియమ్మ, యోహాను, దుర్గ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డుపైకి చేరిన మురుగునీటిని పరిశీలిస్తున్న దృశ్యం

ఆర్ఎస్‌కు ఘన నివాళి



ఆర్ఎస్ వర్ధంతి నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

ఆకివీడు: పేదప్రజల కోసం నిరంతరం పోరాటాలు చేస్తూ ఉద్యమమే ఊపిరిగా పని చేసిన ఆర్.సత్యనారాయణ చిరస్మరణీయుడని సీపీఎం ఏరియా కార్యదర్శి కె.తవిటినాయుడు కొనియాడారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆర్ఎస్ ప్రథమ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డోకల లక్ష్మి, బీవీ.వర్మ, బి.కల్యాణి, డోకల రవితేజ, లంకా రాజు, బొక్కా సుబ్బారావు పాల్గొన్నారు.

ఉండిలో..

ఉండి: సీపీఎం నాయకుడు మాజీ ఎమ్మెల్యే రుద్రరాజు సత్యనారాయణరాజు(ఆర్ఎస్) స్ఫూర్తితో యువత ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జేఎస్వీ గోపాలన్ అన్నారు. శుక్రవారం సీపీఎం మండల కార్యదర్శి చీర్ల శేషు ఆధ్వర్యంలో ఉండిలో ఆర్ఎస్ ప్రథమ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో కొట్టాడ వెంకటేశ్వరరావు,పెల్లూరి సుబ్రహ్మణ్యం, చీర్ల శ్రీనివాస్, వంజరపు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పంపిణీ

భీమవరం: స్థానిక డీఎన్నార్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం వివిధ రకాల పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.పల్లారావు, కళాశాల అసిస్టెంట్ సెక్రటరీ ఆర్.రామకృష్ణంరాజు మాట్లాడుతూ చెట్లను రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయని ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సెక్రటరీ పి.సీతారామరాజు, లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ ఎస్.మహేష్ కుమార్, సైకిల్ క్లబ్ అధ్యక్షుడు జి.అజయ్ కుమార్, పి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు పంపిణీ దృశ్యం